
మెట్‌పల్లి: మహిళా ఉద్యోగిని సన్మానిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

జగిత్యాల అర్బన్: అదనపు కలెక్టర్ బీఎస్ లతను సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులు

కోరుట్లరూరల్: మహిళ లతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ తోట నారాయణ

ఘనంగా మహిళా దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా కేకులు కోసి వేడుకలు
- పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళ లకు సన్మానం

జగిత్యాల/మెట్‌పల్లి/కోరుట్ల/జగిత్యాల టౌన్/అర్బన్/టవర్ సర్కిల్/రూరల్/మెట్‌పల్లి టౌన్/మెట్‌పల్లి రూరల్/ కథలాపూర్/కోరుట్ల రూరల్/రాయికల్/మల్లాపూర్, మార్చి 8: జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా, మెట్‌పల్లిలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథులుగా సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి నాగేశ్వర్‌రావు, జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అరుణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం మహిళా న్యాయవాదులు, కోర్టులో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను బార్ అసోసియేషన్ తరపున శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మహిళా డైరెక్టర్‌తో పాటు మహిళా కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కూన గోవర్ధన్, డైరెక్టర్లు సంకు గంగాధర్, గోరుమంతుల ప్రవీణ్, అందె భవితారాణి, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సతీశ్ పాల్గొన్నారు. జగిత్యాలలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్, శ్రావణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న 26 మంది మహిళలను మహిళా రత్న పురస్కారాలతో సత్కరించారు. ఇక్కడ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్, నాయకులు హన్మంత్ రెడ్డి, విఠల్, విశ్వనాథం, తదితరులున్నారు. జగిత్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ కులాల అభివృద్ధి అధికారి సునీత, తేజస్ ఫౌండేషన్ ఆర్గనైజర్ శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ బీఎస్ లత శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, టీఎంసీ రజిత, హెల్త్ అసిస్టెంట్ లత, జేవో గణేశ్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ సమావేశ మందిరంలో మహిళా ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్లు రాజేందర్, సంతోష్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, మధులత, దిలీప్, రవీందర్, ముజీబ్, నాయక్, సిబ్బంది పాల్గొన్నారు. కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించారు. జగిత్యాలలోని ఎన్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌వీ, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి, కస్తూరి మల్లికార్జున్, అధ్యాపకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా కార్మికులను సన్మానించారు. సంఘం నాయకులు శంకర్, హరికిరణ్, రవీందర్, శివరామకృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్, రాజేశ్, తిరుపతిచారి, ప్రభాకర్, గంగాధర్, కృష్ణ, నరేశ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్లు జయశ్రీశేఖర్, ముత్యం రాజు, గంగాధర్–లలిత, మహేశ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జాదవ్ అశ్విని, భాగ్యలక్ష్మి, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్‌కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయమూర్తి పావని, మహిళా న్యాయవాదులను బార్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. సీ ప్రభాకర్ భవనంలో పలువురు మహిళలను తెలంగాణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మనోహర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. మల్లాపూర్, గుండంపల్లి గ్రామాల్లో మహిళా అధికారులను సన్మానించారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, వేంపేట, ఆత్మనగర్ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నారాయణ, అశోక్‌గౌడ్, నిజామొద్దీన్, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నీల, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు శేఖర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ విజయ్ పాల్గొన్నారు. కథలాపూర్ మండలం తాండ్ర్యాల గ్రామంలో ఉపాధిహామీ కూలీలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. జగిత్యాలలోని ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ మూల అనిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. డివిజన్ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించారు. వేడుకల్లో ధర్మపురి ప్రభుత్వ వైద్యురాలు డీజీవో స్వాతి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కురుమల్ల శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలో కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తి, న్యాయవాదులు

జగిత్యాలరూరల్: వైద్యాధికారిని సన్మానిస్తున్న ఎస్బీ ఐ లైఫ్ ఉద్యోగులు

కామర్స్‌తో ఉజ్వల భవిష్యత్

జగిత్యాల, మార్చి 8: కామర్స్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జగిత్యాల కామర్స్ ఫోరం వ్యవస్థాపకుడు శ్రీపాద నరేశ్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం వారు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులతో కలిసి జగిత్యాల కామర్స్ ఫోరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, రెసిడెన్షియల్ కాలేజీల, కేజీబీవీ అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళ ల సంక్షేమమే సర్కారు లక్ష్యం

మహిళా శక్తి భవన్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, తదితరులు

జగిత్యాల, మార్చి 8: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, రాబోయే ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా తయారు చేసేందుకు కంకణం కట్టుకున్నదని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాలలో మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు శనివారం ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌మార్, కలెక్టర్ సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఎస్పీ అశోక్‌కుమార్, ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీవో రఘువరణ్, డీఎస్పీ రఘుచందర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా అధికారుల సేవలు అభినందనీయం

బహుమతులు అందుకున్న మహిళా పోలీసు అధికారులతో ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 8: పోలీసు శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్పీ అశోక్ కుమార్ కొనియాడారు. జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులను సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలందిస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలను చక్కగా నిర్వహిస్తున్నారని, గృహ హింస, వైవాహిక వివాదాల్లో బాధితులైన మహిళలకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వారికి భరోసానివ్వడం వంటివి విధులు నిర్వహిస్తున్నారన్నారు. మహిళా అధికారులు వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీలు రఘుచందర్, రాములు, ఎస్ఐలు గీత, సుప్రియ, ఆర్ఐలు కిరణ్‌కుమార్, వేణు, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, జిల్లాలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, హోం గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన బీఆర్ఎస్ నేత

పెగడపల్లి, మార్చి 8: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచంద్రంను హైదరాబాద్‌లోని నివాసంలో శనివారం పెగడపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇరుగురాల ఆనందం మర్యాద పూర్వకంగా కలిశాడు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో రిజర్వేషన్ కల్పించడంతో పాటు అసైన్డ్ భూములను దళితులకు పంపిణీ చేయడం, అసాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ సభ్యుడిని కోరినట్లు ఆనందం తెలిపారు.

రహదారికి అడ్డంగా మట్టి పోశారని ఫిర్యాదు

మల్యాల(కొడిమ్యాల), మార్చి 8: మల్యాల మండలం నూకపల్లిలో రహదారిపై మట్టి పోశారని గ్రామానికి చెందిన చెవులమద్ది శ్రీనివాస్‌తో పాటు పలువురు గ్రామస్తులు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మల్యాల సీఐ నీలం రవిని వివరణ కోరగా ఎలాంటి కేసు నమోదు చేయలేదన్నారు. విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

హెల్త్ స్కీం వర్తింపజేసేలా కృషి చేస్తా

జగిత్యాల, మార్చి 8: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీంను ప్రైవేట్ ఉపాధ్యాయులకు వర్తింపజేసేలా కృషి చేస్తానని పీఆర్టీయూ (టీఎస్) ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయంలో శనివారం ఆయన పూజలు చేశారు. అనంతరం శ్రీపాల్ రెడ్డిని సంఘం జిల్లా సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున, శశికళ, జయప్రద పాల్గొన్నారు.

దేవస్థానం విషయంలో ఇష్టారీతిన వ్యవహరించడం సరికాదు

ధర్మపురి, మార్చి 8: ధర్మపురి దేవస్థానం విషయంలో నాయకులు, సిబ్బంది ఇష్టారీతిన వ్యవహరించడం సరికాదని డీసీఎమ్మెస్ చైర్మన్ డా.శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. స్వామి వారి కల్యాణం శ్రీమఠం స్థలంలో నిర్వహించడాన్ని ఖండిస్తూ శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేవస్థానం కార్యాలయంలో సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మపురి క్షేత్రంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం నిర్వహించే స్థలం మార్చడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యోరి రాజేశ్, సంగి శేఖర్, అనంతుల లక్ష్మణ్, అయ్యోరి వేణు, తిర్మందాసు అశోక్, మహేశ్, రాజన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం సూపరింటెండెంట్ కు వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పట్టణాభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, మార్చి 8: ప్రజలు పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ సత్యప్రసాద్ కోరారు. శనివారం ఆయన పట్టణంలో పన్ను వసూళ్ల తీరును పరిశీలించారు. పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వందశాతం పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, రెవెన్యూ ఆఫీసర్ కనకయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

అదృశ్యమైన వృద్ధురాలు మృతి

కథలాపూర్, మార్చి 8: కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన గుగ్గిల్ల గంగు (76) గురువారం అదృశ్యం కాగా, శనివారం మృతదేహం సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ శివారులోని కాలువలో తేలింది. మృతదేహానికి పోస్టుమార్టం చేయించి, కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

పసుపు క్వింటాల్ @ రూ.10,555

మెట్‌పల్లి, మార్చి 8: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో పసుపు క్రయ విక్రయాలు జోరందుకున్నాయి. శనివారం పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 10,555, కనిష్ఠంగా రూ.6,263, పసుపు మండ (గోళ) గరిష్ఠంగా రూ.9,939, కనిష్ఠంగా రూ.6,501, చూర గరిష్ఠంగా రూ.8,111, కనిష్ఠంగా రూ.6,579 పలికింది. మార్కెట్‌లో 16667క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

మెట్‌పల్లి టౌన్, మార్చి 8: మెట్‌పల్లి పట్టణంలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కమిషనర్ మోహన్ అధికారులకు సూచించారు. పట్టణంలో శనివారం ఆయన మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి రోజూ పట్టణంలో పారిశుధ్య పనులతో పాటు చెత్త సేకరణ, ఇంటి పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తెలుపాలన్నారు. గడువులోగా పన్ను వసూలు చేయాలని సూచించారు.

కోరుట్ల, మార్చి 8: పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 31వ తేదీలోగా వంద శాతం పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఇక్కడ బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

'విజయంతం చేయాలి'

కోరుట్ల రూరల్, మార్చి 8: పసుపు రైతుల డిమాండ్లను నెరవేర్చాలని మెట్‌పల్లిలో ఈనెల 11న రైతు మహాధర్నా నిర్వహించనున్నట్లు రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఐలాపూర్ గ్రామంలో శనివారం ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపుకు కనీస మద్దతు ధర కల్పించి, బోనస్ అందించాలన్నారు. మహాధర్నాకు రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, పిడుగు సందయ్య, మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, గడ్డం శేఖర్, ఏనుగు సంతోష్‌రెడ్డి, జౌడి లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బద్ధం నారాయణ, సురకంటి జీవన్, సంజీవరెడ్డి, కొంత చిన్నారెడ్డి, వెల్మ సాయిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పదో తరగతి హాల్ టికెట్లు

జగిత్యాల టౌన్, మార్చి 8: పదో తరగతి విద్యార్థులు ఆన్‌లైన్లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వ కల్పించినట్లు జిల్లా విద్యాధికారి రాము ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు వెబ్‌సైట్ www.bse.telangana.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఉద్యమకారులు తరలిరావాలి

జగిత్యాల రూరల్, మార్చి 8: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించే ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్ పిలుపునిచ్చారు. జగిత్యాలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ రాగుల రాజు, ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్‌కుమార్, కాయితి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

కోరుట్ల మార్చి 8: సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజారెడ్డి, నర్సయ్య, శోభన్, మురళి, నగేష్, రాములు, లక్ష్మణ్, సంతోష్ కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పీఆర్సీ అమలు చేయాలి

జగిత్యాల, మార్చి 8: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక విద్యానగర్‌లోని ఎస్టీయూ భవన్‌లో శనివారం సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి మెడికల్, జీపీఎఫ్, సరెండర్ లీవ్ బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో ప్రభుత్వ ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు సీర్నాంచ రవీందర్, పాలెపు శివరామకృష్ణ, నాయకులు శ్రీనివాస్, ప్రవీణ్, ప్రభాకర్, రాజేశ్, తిరుపతిచారి, గంగాధర్, కృష్ణ, నరేశ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

రాయికల్/కొడిమ్యాల/సారంగాపూర్/మల్లాపూర్/మేడిపల్లి/వెల్గటూర్, మార్చి 8: సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను శిక్షించాలని రాయికల్ అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి వారు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గంగాధర్, రాజేందర్, బీ రాజేందర్, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. కొడిమ్యాలలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, నరేశ్, మహేశ్, స్వామి, రవీందర్, ప్రభుదాస్ పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కోటేశ్ మహరాజ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శ్యామ్‌బాబు, రాము, మల్లేశ్, రమేశ్, అంబేద్కర్ సంఘం నాయకుడు గంగాధర్ పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ సంఘం, అఖిలపక్షం నాయకులు నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. నాగునూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన దుండగులను శిక్షించాలని మేడిపల్లి మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మేడిపల్లిలో వారు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు దీపక్, నాయకులు రాజు, వేణు, సతీశ్, శంకర్, గంగాధర్, రాజేందర్ పాల్గొన్నారు. వెల్గటూర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి దళిత సంఘం నాయకుడు చుంచు మల్లేశ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, భాస్కర్, కృష్ణ, లక్ష్మణ్, సతీశ్, సంజీవ్, మహేందర్, రాములు, రాజు, శ్రీను పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రండి

ధర్మపురి, మార్చి 8: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్‌ను శనివారం హైదరాబాద్‌లోని వారి వారి నివాసాల్లో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేసి ఆహ్వానించారు. ఈవో సంకటాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు అభినందన

ఉపాధ్యాయులను అభినందిస్తున్న డీఈవో రాము

జగిత్యాల టౌన్, మార్చి 8: రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు హాజరైన జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులను శనివారం జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, మల్లాపూర్ ఎంఈవో దామోదర్‌రెడ్డి, వెల్గొండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుగుణాకర్, పీఆర్‌టీయూ నాయకులు బొమ్మకంటి శ్రీనివాస్, సంగ కుమార్ పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యాంప్రసాద్

ధర్మపురి, మార్చి 8: రాజీ మార్గమే రాజమార్గమని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి శ్యాంప్రసాద్ సూచించారు. జాతీయ లోక్‌అదాలత్‌ను పురస్కరించుకొని ధర్మపురి కోర్టులో కక్షిదారులు రాజీపడగా 222 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, ఉమాసాగర్, బార్ అసోసియేషన్ సభ్యులు రౌతు రాజేశ్, గడ్డం సత్యనారాయణరెడ్డి, రామడుగు రాజేశ్, జాజాల రమేశ్, న్యాయవాదులు ఇమ్మడి శ్రీనివాస్, రాజు, కీర్తి,సాయిశ్రీ, రమ్య పాల్గొన్నారు.

మహిళ లు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

INTERNATION